1. భారతదేశ ఆర్థిక వ్యవస్థ లక్షణాలు

- బ్రిటీషు వలస పాలనలో భారతదేశ ఆర్థిక వనరులు దోపిడికి గురయ్యాయి. ఫలితంగా పరిశ్రమలు నశించి వాస్తవ ఆదాయాలు, వేతనాలు స్థాయి తగ్గి పేదరికం, నిరుద్యోగం పెరిగాయి.
- నిర్వచనీయమైన పద్ధతిలో ఉత్పత్తి ఉపాధి కల్పనలున్న భారీ పరిశ్రమ, వ్యవసాయరంగాలను 'వ్యవస్థీకృత రంగం' అంటారు.
  ఉదా॥ వాహానాలు, రసాయనాలు – వస్త్రాలు
- ఉద్యోగాలలో కాని, జీతాల స్థాయిలోగాని ఒక నియమిత పద్ధతి లేని కార్మికులు, కర్షకులు ఉన్న చిన్న అల్ప పరిశ్రమలను 'అవ్యవస్థీకృత రంగం' అంటారు.
  ఉదా॥ బీడీల తయారి, హస్తకళలు.
- భారత ఆర్థిక వ్యవస్థలో ఆదాయ, సంపదల పంపిణిలో గణనీయమైన వ్యతాసాలున్నాయి. ఆస్థి, సంపదల యాజమాన్య పద్ధతులు జమీందారీ మహాల్వారీ, రైత్వారీ మొ॥ బ్రిటీషు భూ కౌలు పద్ధతుల వారసత్వం అటువంటి పరిస్థితికి ప్రధాన కారణాలు. 'లారెంజ్ వక్ర రేఖ' ఆదాయ అసమానతలను కొలుస్తుంది.
- 'లార్ట్ కార్న్ వాలీస్' ప్రోత్సాహంతో ఈస్ట్ ఇండియా కంపెనీ 'జమీందారీ వ్యవస్థ'ను ప్రవేశపెట్టింది. మహాల్వారీ వ్యవస్థలో భూమి చిన్న కుటుంబాలు సమూహానికి చెంది ఉంటుంది. రైత్వారీ పద్ధతిలో భూమి విడి విడి వ్యక్తులకు చెంది ఉంటుంది.ఆ వ్యక్తులే ప్రభుత్వానికి పన్ను కట్టాల్సి ఉంటుంది.
- పెట్టుబడిదారీ విధానంలో ఉత్పత్తి సాధనాల యాజమాన్యం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉంటుంది. ఉత్పత్తి సాధనాల మీద ప్రభుత్వ యాజమాన్యం, కేంద్రీకృత ప్రణాళిక సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో ఉంటాయి. ఉత్పత్తి సాధనాలపై ప్రభుత్వం, ప్రైవేటు యాజమాన్యాలు మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ఉంటాయి.
- సంపద, ఆస్థుల నుంచి పొందిన ఆదాయాన్ని సాధారణంగా అసంపాదిత ఆదాయం (అన్ ఎర్న్డ్ ఇన్ కం) అనీ, శ్రమ, పని ద్వారా పొందిన ఆదాయాన్ని 'సంపాదిత ఆదాయం' (ఎర్న్డ్ ఇన్కం) అని అంటారు.
- మన దేశంలో పండే ప్రధాన ఆహార పంటలు: వరి, గోధుమ,మొక్కజొన్న, జొన్న,
- ప్రధాన పంట కాలాలు 3: అవి ఖరీఫ్ (జూలై నుంచి అక్టోబర్), రబీ (అక్టోబరు నుంచి మార్చి), జయద్ (మార్చి నుంచి జూన్)
- వ్యవసాయ రంగం పై ఆధారపడ్డ జనాభా 1951 లో 70% ఉండగా 2001 నాటికి 57%నికి తగ్గింది.

1. బ్రిటీషు పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ ముఖ్య లక్షణాలు ఏవి? **(4 మార్కులు)**

జ. a) 17వ శతాబ్దంలో వ్యాపారం కోసం మన దేశం వచ్చిన బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ 1857 సిపాయిల తిరుగుబాటు తర్వాత ఆంగ్ల ప్రభుత్వ పాలనను నెలకొల్పింది. స్వయం సమృద్ధితో ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఆంగ్లేయుల దోపిడీ విధానాలతో చిన్నా భిన్నమైంది.

b) మన వస్తు సంపదను బ్రిటీష్ వారు దోచుకున్నారు. ఫలితంగా మన స్థూల జాతీయాదాయానికి శాశ్వత నష్టం వాటిల్లింది.

c) ఇంగ్లాండ్‌లో యంత్రాల ద్వారా తయారైన వస్తువులను భారతదేశంలో దిగుమతి చేయడం వల్ల స్థానిక దేశీయ వస్తువులకు పోటీ ఏర్పడి, స్వదేశీ పరిశ్రమలు దెబ్బతిన్నాయి.

d) వివక్షతతో కూడిన పన్నుల విధానాలతో వలస పాలకులు ఎగుమతులను ప్రోత్సహించుకుని భారత వస్త్ర పరిశ్రమలను అణచి వేశారు.

e) వ్యవసాయ వాణిజ్యీకరణ, తోటల పెంపకం, జనుము మొ।। వ్యవసాయ ఆధార పరిశ్రమల అభివృద్ధి జరిగింది.

f) వాస్తవ తలసరి ఆదాయం విపరీతంగా పడిపోయింది. జీతాల స్థాయి తగ్గి, నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. వీటిన్నటితో పాటు మానవులు సృష్టించిన కొరతల వల్ల పేదరికం గణనీయంగా పెరిగింది.

2. భారతదేశంలో అసమాన సామాజిక ఆర్థిక నిర్మాణానికి కారణమైన భూమి ఒడంబడిక పద్ధతులేమిటి?

a) లార్డ్ కార్న్ వాలీస్ ప్రోత్సాహంతో ఈస్ట్ ఇండియా కంపెనీ అప్పటి వరకూ ఉన్న సుంకర్లను భూ యజయానులుగాను, నిజమైన భూ యజమానులను కౌలు దార్లుగానూ మార్చింది. దీనివల్ల యజమానులు కౌలుదార్లును యథేచ్ఛగా దోపిడి చేసే అవకాశం ఏర్పడింది. ఇదే **'జమీందారీ'** వ్యవస్థగా మారింది.

b) మహాల్వారీ, రైత్వారీ, వ్యవస్థలు బ్రిటీష్ పాలనలో మరో రెండు ముఖ్యమైన భూ ఒడంబడికలు.

c) మహాల్వారీ వ్యవస్థలో భూమి చిన్న కుటుంబాల సమూహానికి చెందిందిగా ఉంటుంది. వారు ఆ ప్రాంతంలో శక్తి వంతమైనవారు. ప్రభుత్వానికి పన్ను కట్టాల్సిన బాధ్యత వారిదే.

d) రైత్వారీ పద్ధతి లో భూకేటాయింపు పొందిన రైతులే నేరుగా ప్రభుత్వానికి పన్ను కట్టాలి.
స్వతంత్ర భారతదేశం జమీందార్లు, మహాల్వార్లు, రైత్వార్లు అనే పై మూడు వర్గాలను రద్దు చేసింది.

3. ఆదాయ అసమానతలకు ముఖ్య కారణాలు ఏవి? (2 మార్కులు)

a) వ్యక్తుల సంపదనా సామర్థ్యాల్లో తేడాలుండడం

b) ఆస్తి హక్కు – వారసత్వపు హక్కులు

c) జీతాల – కూలీ రేట్లలో తేడాలుండడం

d) సంపాదిత – అసంపాదిత ఆదాయం

e) విద్యాస్థాయిలో – శిక్షణలో – నైపుణ్యాల్లో తేడాలుండడం.

f) ఉపాధి అవకాశాలలో తేడాలుండడం.

4. విభిన్న ఆర్థిక వ్యవస్థలని తెలపండి (2 మార్కులు)

జ. 1. **పెట్టుబడి దారి ఆర్థిక వ్యవస్థ:** ప్రధాన ఉత్పత్తి రంగాల్లో పెద్ద సంఖ్యలో ప్రైవేటు వాణిజ్య సంస్థలుండడం.

2. **సామ్యవాదం ఆర్థిక వ్యవస్థ:** వస్తువుల ఉత్పత్తి, సేవలు, ప్రభుత్వరంగ సంస్థలు నిర్వహిస్తాయి.

3. **మిశ్రమ ఆర్థిక వ్యవస్థ:** వస్తువుల ఉత్పత్తి, సరఫరా సేవలు ప్రభుత్వ యజమాన్యంలోనూ ప్రైవేటు యజమాన్యంలోనూ ఉంటాయి.

బహుళ్ఛైచ్ఛిక ప్రశ్నలు

1. చైనా, తూర్పు యూరప్ దేశాలు ఏ ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నాయి.

ఎ) పెట్టుబడీ దారి బి) సామ్యవాద సి) మిశ్రమ డి) సరళీకృత

2. భారతదేశ ఆర్థిక వ్యవస్థ

ఎ) మిశ్రమ బి) పెట్టుబడి దారి సి) సామ్యవాద డి) కమ్యూనిస్టు

2. జమీందారీ వ్యవస్థను ప్రవేశపెట్టినది

ఎ) కారన్ వాలీస్ బి) విలియం బెంటిక్ సి) డల్హౌసీ డి) రాబర్ట క్లైవ్

4. బ్రిటీష్ వారి ఆర్థిక దోపిడిని దాదాబాయి నౌరోజి ఇలా పేర్కొన్నాడు.

ఎ) పట్టణీకరణ బి) సంపద కొల్లగొట్టుట సి) ఆర్థిక పీల్చివేత డి) ఆర్థికాభివృద్ధి

5. ఉత్పత్తి సాధనాలు యాజమాన్యం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న వ్యవస్థ

ఎ) సంయుక్త రంగం బి) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

సి) సామ్యవాదం డి) పెట్టుబడీ దారి

6. శ్రమ (లేదా) పని ద్వారా పొందే ఆదాయం

ఎ) సంపాధిత బి) అసంపాదిత సి) గాలిపాటు డి) జాతీయాదాయం

7. ధరల స్థాయిని మార్కెట్ సప్లయి, డిమాండ్‌లు నిర్ణయించే వ్యవస్థ

ఎ) పెట్టుబడీ దారి బి) సామ్యవాద సి) మిశ్రమ డి) సరళీకృత

8. సంపద, ఆస్థుల నుంచి పొందే ఆదాయం

ఎ) సంపాధిత బి) అసంపాదిత సి) గాలిపాటు లాభం డి) తలసరి ఆదాయం

9. కేంద్రీకృత ప్రణాళిక ఏ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణం

ఎ) పెట్టుబడీ దారి బి) సామ్యవాద సి) మిశ్రమ డి) కమ్యూనిస్టు

10. ప్రభుత్వ యాజమాన్యం నిర్వహించే సంస్థలు

ఎ) ప్రభుత్వరంగ సంస్థలు బి) ప్రైవేటు రంగం

సి) ఉమ్మడి రంగం డి) సహకారం రంగం

జవాబులు

1) బి 2) ఎ 3) ఎ 4) బి 5) డి 6) ఎ 7) ఎ 8) బి 9) బి 10) ఎ

ఖాళీలను పూరించండి

1. ఈస్టిండియా కంపెనీ రాజ్యాధికారాన్ని పొందిన సం॥ .....
2. హస్త కళలు, చేనేత వస్త్రాలు, ఆర్థిక వ్యవస్థ ..... రంగంలో భాగాయి.
3. ఈస్టిండియా కంపెనీ నిజమైన భూ యజమానులను ..... గా మార్చింది.
4. సంపద, ఆస్థుల నుంచి పొందు ఆదాయం .....
5. బ్రిటీష్ వారి దోపిడిని డి.ఆర్.గాడ్గిల్ ..... గా వర్ణించాడు.
6. చైనా, తూర్పు యూరప్ దేశాలలో ..... ఆర్థిక వ్యవస్థ ఉంది.
7. భారతదేశ ఆర్థిక వ్యవస్థ .....
8. ..... వ్యవస్థలో సప్లయి, డిమాండ్ శక్తులు ధరల స్థాయిని నిర్ణయిస్తాయి.
9. శ్రమ, పని ద్వారా పొందే ఆదాయం .....
10. ప్రభుత్వ యాజమాన్యంలో నడుస్తున్న సంస్థలు .....

జవాబులు

1. 1757 సం॥ 2. అవ్యవస్థీకృత 3. కౌలుదార్లు 4. అసంపాదిత ఆదాయం
5. ఆర్థిక పీల్చివేత (ఎకనామిక్ డ్రైవ్) 6. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ 7. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ
8. పెట్టుబడీ దారి 9. సంపాధిత ఆదాయం 10. ప్రభుత్వ రంగ సంస్థలు

జతపరచండి:

గ్రూప్ 'ఎ'

1.	దాదాభాయి నౌరోజి	( )	ఎ) పట్టణాల పెరుగుదల
2.	డి.ఆర్.గాడ్గిల్	( )	బి) సామ్యవాద వ్యవస్థ
3.	పట్టణీకరణ	( )	సి) సంపద దోపిడి
4.	ప్రభుత్వ రంగం	( )	డి) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ
5.	కేంద్రీకృత ప్రణాళిక	( )	ఇ) ఆర్థిక పీల్చివేత

జవాబులు

1 – సి 2 – ఇ 3 – ఎ 4 – డి 5 – బి

గ్రూప్ 'బి'

1.	స్వేచ్ఛా విపణి	( )	ఎ) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ
2.	ప్రభుత్వ యాజమాన్యం	( )	బి) కారన్ వాలీస్
3.	ఉమ్మడి రంగం	( )	సి) ఆదాయ అసమానతలు
4.	జమీందారీ వ్యవస్థ	( )	డి) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ
5.	ఆస్థి హక్కు	( )	ఇ) పెట్టుబడీ దారి వ్యవస్థ

జవాబులు

1 – ఇ 2 – డి 3 – ఎ 4 – బి 5 – సి